నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
శనివారం | 11 నవంబర్ 2023 | పేజీలు 8

విధులు నిర్వర్తించారు...

## బాధ్యతను మరిచారు

- మట్టిపాలవుతున్న అక్రమ ఎరువులు
- పట్టించుకోని అధికారులు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :**
దేశానికి వెన్నముక రైతు. రైతులేనిదే రాజ్యం లేదు అనేది నానుడు. గత కొన్ని సంవత్సరాల క్రితం ఎవరో రైతు అక్రమంగా యూరియా, అమ్మోనియా తదితర ఎరువులను బ్లాక్‌లో అక్రమంగా తరలిస్తున్న ఎరువులను ఆనాటి మండల రెవెన్యూ అధికారులు, మండల అగ్రికల్చరల్ అధికారులు ఉమ్మడిగా కలిసి అక్రమంగా తరలిస్తున్న ఎరువులను స్వాధీనం చేసుకొని పట్టణంలోని పాత రెవెన్యూ కార్యాలయం (గ్రామ చావిడి)లో నిల్వచేశారు. కానీ ఆనాటి నుండి ఈనాటి వరకు నిల్వ వుంచిన ఎరువు బస్తాలను రెవెన్యూ అధికారులు, అగ్రికల్చరల్ అధికారులు మరిచిపోయారు. సదరు ఎరువు బస్తాలు పాతబడి పాడుబడిన భవనంలో మిగతా 2లో



గతంలో నిల్వ వున్న ఎరువులు


శోభయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా పవిత్ర అక్షింతల

## శోభయాత్ర

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**
రామజన్మభూమిలో నిర్మాణమవుతున్న భవ్య రామమందిర నిర్మాణం త్వరలో పూర్తయి మహా ప్రాణప్రతిష్ట జరుగుతున్న సందర్భంలో భగవాన్ రామ్‌లల్లా విరాజ్ మాన్‌ను పూజించి పవిత్ర అక్షింతలు అయోధ్య మిగతా 2లో



# రూ.500 కోట్లతో నగరాభివృద్ధి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బివై రామయ్య

- 50 శాతం యూజర్ ఛార్జీలు తగ్గింపు
- నీటి సమస్య తీరినట్లే
- నగర మేయర్ బివై రామయ్య

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:**
కర్నూలు నగరంలో రూ.500కోట్లతో పనులు చేపట్టి నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి అభివృద్ధిలో నెంబర్‌వన్‌గా నిలబెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నటు నగర మేయర్ బి.వై.రామయ్య పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో కమిషనర్ భార్గవతేజతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కర్నూలు నగరంపై ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ప్రత్యేక చొరవ చూపుతూ అభివృద్ధి తగ్గ నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా కర్నూలు నగరంలో తాగునీటి సమస్య ఏళ్ల తరబడి నెలకొని ఉందని, రూ.125కోట్లతో జగన్నాథగట్టుపై 50ఎంఎల్‌డీ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రూ.124కోట్లతో జోహరాపురం వద్ద మురికినీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గతంలో దేశవ్యాప్తంగా 97వ ర్యాంకులో ఉండగా ఇప్పుడు 57వ ర్యాంకు తీసుకవచ్చి రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకులో నిలిపామన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వసూలు చేస్తున్న యూజర్ ఛార్జీలను 50శాతం తగ్గించామన్నారు. ప్రస్తుతం యూజర్ ఛార్జీలకు గృహాలకు రూ.4లు, మురికివాడల్లో రూ.2లు వసూలు చేయడం జరుగుతుందని, వాటిని 50శాతానికి తగ్గించడం జరిగిందన్నారు. నగరంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య అధికమవుతుందని, వాటిని అధిగమించేందుకు బళ్లారి చౌరస్తా అండర్‌పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. తాము అధికారంలోకి మిగతా 2లో



శ్రీశైలం ఘాట్ రోడ్డులో వాహనం ఢీకొని

## చిరుత పులి పిల్ల మృతి

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:**
శ్రీశైలం సమీపంలోని పాలధార పంచదార వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని చిరుత పులి పిల్ల మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. చిరుత పులి పిల్ల రోడ్డు దాటుతుండగా ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తుంది. శ్రీశైలం అటవీ శాఖ రేంజర్ నరసింహులు మాట్లాడుతూ 6 నెలల ఆడ చిరుత పులి పిల్ల అని ఢీ కొట్టిన వాహనాన్ని గుర్తించి చర్యలు తీసుకుంటామని, పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

ఈవీఎంల మాక్ పోల్

## ప్రక్రియ పూర్తి

- కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**
నగరంలోని కలెక్టర్ ఈవీఎం గోడౌన్‌లోని మొదటి అంతస్తులో జరుగుతున్న ఈవీఎంల మాక్ పోల్ ప్రక్రియ నేటితో పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ జి.సృజన పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఈవీఎం గోడౌన్‌లోని మొదటి అంతస్తులో జరుగుతున్న మాక్ పోల్ కార్యక్రమాన్ని పరిశీలించి అనంతరం ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెక్ విజయవంతంగా పూర్తి


విజిస్టర్ రిజిస్టర్‌లో సంతకం చేస్తున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

చేసినందుకు 16మంది బెల్ కంపెనీ ఇంజనీర్లను అభినందించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.సృజన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్ల నిర్వహణ కోసం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రథమస్థాయి పరిశీలన విజయవంతవంగా


స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

స్పందన అర్జీలపై

## కలెక్టర్ ఆగ్రహం

మండలంలో భూ సమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్
మండలస్థాయి స్పందన కార్యక్రమానికి 117 అర్జీలు
మండల స్థాయి జగనన్నకు చెబుదాం

2లో

సూర్య

శనివారం | 11 నవంబర్ 2023

విధులు నిర్వర్తించారు ...

# బాధ్యతను మరిచారు

(మొదటిపేజీ తరువాయి)

వేసిన సంచులు వర్షపు నీటితో ఎరువులు కరిగి, సంచులు చిరిగి ఎరువులలోని సారమంతా పోయి నిస్సారవంతంగా దుమ్ము, దూళితో పడివున్నాయి. వేలాదిరూపాయలతో రైతులు కొనుగోలు ఎరువులను పట్టుకున్న అధికారులు జరిమానా విధించి వచ్చిన సొమ్మును ప్రభుత్వ ఖజానకు వేలం ద్వారానైనా అమ్మకం చేసి వచ్చిన సొమ్మును ప్రభుత్వానికి జమ చేయకుండా నిర్లక్ష్యంగా ఎరువులను వృధాగా మట్టిపాలు చేస్తున్న అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు, రైతుసంఘం నాయకులు గ్రామంలోని ప్రజలు, మేధావులు తదితరులు కోరుతున్నారు.

**అగ్రికల్చర్ అధికారి వివరణ :** వెలుగోడు మండల వ్యవసాయ అధికారికి ఈ ఎరువుల గురించి వివరణ అడుగగా పట్టుబడిన ఎరువుల గురించి మాకు సమాచారం లేదని వాటికి సంబంధించిన రికార్డులు లేవని తెలిపారు.

# ఘనంగా పవిత్ర అక్షింతల శోభయాత్ర

(మొదటిపేజీ తరువాయి)

నుంచి కర్నూలుకు గురువారం రాత్రి చేరుకున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం నగరంలోని ఏకాంతరామాలయం నుంచి శ్రీ భరతమాత మందిరం వరకు శోభయాత్ర తీసుకెళ్లారు. ఆలయంలో మహిళలు దీపాలతో, మంగళహారులతో స్వాగతం పలికారు. పవిత్ర అక్షింతలకు షోడశోపచార పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు నందిరెడ్డి సాయిరెడ్డి, ప్రాణేష్, సందడి మహేష్, గూడా సుబ్రమణ్యం, గౌరీ, గోరంట్ల రమణ, మాళిగి భానుప్రకాష్, గోవిందరాజులు, జంపాల రాధిక, రాజేష్, టీసీ. మద్దిలేటి, ఈపూరి నాగరాజు, పావని, శ్రీవాణి, వివిధ హిందూ ధార్మిక సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటల సాగుకు

# ప్రోత్సాహం ఇవ్వండి

– మండల వ్యవసాయ అధికారి



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి పవన్ కుమార్

**వెలుగోడు, మేజర్‌న్యూస్‌:** స్థానిక పట్టణంలోని రైతు భరోసా కేంద్రం నందు శుక్రవారం మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్ స్థానిక పట్టణంలోని రైతు భరోసా కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్ అపరాలు, చిరుధాన్యాల సాగు రబీ, వరిసాగు స్థానంలో బోరుల క్రింద ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలకు ప్రోత్సహించాలని ఆయన అన్నారు. వరి సీజన్‌లో నీరు విడుదల చేయరు గనుక చిరు ధాన్యాలను సాగు చేయాలని మైదాన ప్రాంతాలతో పోల్చుకుంటే బోర్ల క్రింద వరిసాగుకు ఖర్చు కూడా ఎక్కువేనని అన్నారు. దీనివలన పెట్టుబడి వ్యయం పెరిగి రైతులు ఇబ్బందులు పడుతుంటారని రైతులు వరి స్థానంలో అపరాలు, చిరు ధాన్యాల సాగును ప్రోత్సహించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని రైతు భరోసా సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమం వ్యవసాయ సలహా మండలి సభ్యులు రామకృష్ణారె డ్డి, శివకుమార్, రమణయ్య, ఏఈఓ సుధారాణి, వ్యవసాయ సిబ్బంది రామకృష్ణ తదితర రైతులు పాల్గొన్నారు.

# రూ.500 కోట్లతో నగరాభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

వచ్చినప్పటి నుంచి నగరంలో అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ప్రస్తుతం 12 అర్బన్ హెల్త్‌సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. వాటితో రైతు భరోసా కేంద్రాలు, నాడు–నేడు కింద ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలను తీర్చిదిద్దడంతో ప్రభుత్వ పాఠశాల్లో కూడా నో వేకెన్సీ బోర్డు పెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం రూ.2.40లక్షల కోట్లతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హుడైన ప్రతి పేదవాడికి అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను అందరికీ తెలిసే విధంగా ప్రతి సచివాలయ పరిధిలో ఒక బోర్డును ఏర్పాటు చేసి ప్రజలకు వివరించాలన్నారు. నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. నగర కమిషనర్ భార్గవతేజ మాట్లాడుతూ నగర ప్రజలు గత రెండువారాల క్రితం నీటి సమస్యతో ఇబ్బంది పడేవారని, ప్రకృతి కరుణించి మంచి వర్షాలు కురవడంతో సమస్య పరిష్కారమైందన్నారు. సుంకేసుల జలాశయంలో 0.5టీఎంసీ నీటి నిల్వ ఉందని, ఆ నీరు చాలకపోతే గాజులదిన్నె ప్రాజెక్టును నీటిని 1.5టీఎంసీల నీటిని నిల్వ ఉంచడం జరుగుతుందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా అన్ని రకాల వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని 135సచివాలయ కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ పివి.రామలింగేశ్వర్, ఎస్ఈ శేషసాయి, ఎంహెచ్ఓ విశ్వేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఈవీఎంల మాక్ పోల్

# ప్రక్రియ పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

ముగిసిందన్నారు. ఈవీఎంల ఫస్ట్‌లెవల్ చెకింగ్‌కు గుర్తింపు పొందిన రాజకీయ ప్రతినిధులు కూడా హాజరయాయరన్నారు. అంతకుముందు సిబ్బంది హాజరు పట్టిక, సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది హాజరుపట్టికను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విజిటర్ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, డీఆర్‌వో మధుసూధన్‌రావు, నోడల్ అధికారి నాగరాజునాయుడు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.

# శ్రీచౌడేశ్వరీదేవి పల్లకీ సేవ



పల్లకీసేవలో అమ్మవారు

**బనగానపల్లెరూరల్,న్యూస్ :** నందవరం శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారి ఆలయంలో అమ్మవారి పల్లకిసేవను వైభవంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం నాడు సాయంకాలం అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ చుట్టూ పల్లకీసేవను నిర్వహించడం ఆనవాయితీ అందులో భాగంగా హాజరైన భక్తుల సమక్షంలో అమ్మవారి పల్లకిసేవను నిర్వహించడం జరిగింది. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

# గ్రామీణ రోడ్లు చిత్తడి

– ఇబ్బందుల్లో ప్రజలు, విద్యార్థులు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలంలోని గ్రామీణా రోడ్డు మార్గాలు కురిసిన వర్షాలకు చిత్తడి అయ్యాయి.ఆసలే అధ్వాన్నంగా ఉన్న రోడ్లు కురిసిన వర్షాల కారణంగా మరింత దారుణం తయారైయ్యాయి. మండల పరిధిలోని నాగరకన్వి, హొన్నూర్ గ్రామాల రోడ్లు అస్తవ్యస్తంగా మారాయని ఆ గ్రామాల ప్రజలు వాపోతున్నారు.రోడ్డు మార్గంలో వాహనాలు కాదు కదా కనీసం నడవలేని స్థితిలో రోడ్లు ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు.ఆ రోడ్డు మార్గంలో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కోని నడిచి పాఠశాలకు వెళ్తున్నారు.ఇప్పటికైనా సబంధిత అధికారులు స్పందించి రోడ్లకు కనీసం గ్రావెల్‌ను అయినా వేసి భాగు చేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



చిత్తడి అయిన నాగరకన్వి రోడ్లులో నడుస్తున్న విద్యార్థులు

# స్పందన అర్జీలపై కలెక్టర్ ఆగ్రహం

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మిడ్తూరులో స్పందన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కలెక్టర్‌కు జడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, ఎంపిపి మల్లు వెంకటేశ్వరమ్మ, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మెన్ తువ్వ శివరామకృష్ణారెడ్డి, సహకార సొసైటి ఛైర్మెన్ నాగ తులసిరెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు మల్లు శివనాగిరెడ్డి, ఎంపీడీవో జివిఎస్‌రెడ్డి, తహశీల్దార్ ప్రభాకర్ బాబు, పూల బోకేలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం దుశ్శాలువాతో సత్కరించి స్పందన కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. స్పందన కార్యక్రమానికి స్వీకరించిన ఫిర్యాదులు 117 రావడంతో సచివాలయాల్లో స్పందన ఫిర్యాదులు స్వీకరిస్తున్నారా లేదా అని కలెక్టర్ మండి పడ్డారు. దీనిపై తహశీల్దార్, ఎంపీడీవో, ఇఓఆర్డీ, పంచాయతీ రాజ్ అధికారులు మేజర్ ఇష్యూలపై ఫిర్యాదుదారులకు వెంటనే స్పందించాలని ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సమస్యలు పరిష్కారం అవుతున్నాయా లేదా అని మండల స్థాయి అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలన్నారు. మండలంలో శానిటేషన్‌పై దృష్టి సారించాలని, ఇఓఆర్డీ, ఎంపీడీవోలు పట్టించుకోవడం లేదా గ్రామంలో చెత్త ఎక్కడ చూసినా పేరుకుపోయిందన్నారు. చిన్న చిన్న సమస్యలు కలెక్టర్ పరిష్కరించాలా, చిన్న సమస్యలు కూడా పరిష్కరించలేరా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రం వెలుగు కార్యాలయంలో జగనన్నకు చెబుదాం అనే స్పందన కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నేతలే ఎక్కువగా వినతులు ఇవ్వడం పై నాయకుల సమస్యలే పరిష్కారం కావడం లేదని ఇక సామాన్యుల సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని అంటు న్నారు.



మిడ్తూరులో స్పందనలో మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్

ఒక వైపు కలెక్టర్‌కు వినతులు ఇవ్వడంపై స్పందన ఫిర్యాదులు అవే రిపీట్ అవుతున్నాయని, పరిష్కారం కావడం లేదంటూ కలెక్టర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాగయితే ఫిర్యాదుదారులు మరలా నా దృష్టికి వస్తే అధికారులపై చర్యలు తీసుకుంటానన్నారు. సిపిఎం నాయకులు నాగేశ్వరరావు దళితులకు దాదాపుగా 30 ఏళ్ళ క్రితం పట్టాలు, పాస్ బుక్‌లు మంజూరు చేశారని, ఈ భూములకు పరిష్కారం చూపాలంటూ స్పందనలో చాలా సార్లు ఫిర్యాదు చేశామని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్ళామంటూ అలగనూరు పొలిమేరలో దళితులకు 1996లో దాదాపు 20 మందికి పట్టా పాస్ పుస్తకాలు, డి పట్టా నమూనాలు ఇవ్వడంతో దానిపై బ్యాంక్‌రుణాలు పొందారు. కానీ ఇప్పుడు భూములు చూపించడం లేదంటూ కలెక్టర్ ముందు సిపిఎం నాయకులు వాపోయారు. కలెక్టర్ స్పందిస్తూ వారికి ఉంటే చూపించాలని అనడంతో భూములు లేవని తహశీల్దార్ చెప్పడంతో కొందరు ప్రభుత్వ భూముల్లో దాదాపుగా 200 ఎకరాల్లో వెంచర్లు వేశారని, ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోలేదని తహశీల్దార్ పై సిపిఎం నాయకులు నాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. ముఖ్యంగా గ్రామాల్లో శానిటేషన్ ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉంటుందని నాగలూటి, మిడ్తూరు గ్రామాల్లో మలేరియా సోకడంతో ఫ్రైడే డ్రై డేలుగా పాటించడం లేదా అంటూ పంచాయతీ శాఖ అధికారులను , వైద్యాధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. మండలంలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని రైతులకు భూ సమస్యలను పరిష్కరించడంలో వీఆర్వోలు, తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి మీతో కాకుంటే ఆర్డీవో, డిఆర్ఓల దృష్టికి తీసుకొని రావాలని లేదంటే నా దృష్టికి తీసుకొని రావాలని తహశీల్దార్‌కు సూచించారు. ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ప్రశ్నించగా ముఖ్యంగా ఎంఇఓలను ఏమి అడిగినా చెప్పకపోవడంతో వారిపై అసహనం వ్యక్తం చేశారు. జలగనూరు గ్రామంలోని జయకర్ అనే వ్యక్తి తన కుమారునికి 90 శాతం వికలత్వం ఉందని కలెక్టర్‌ను కలవగా మూడు వేల పెన్షన్ కాకుండా ఎక్కువ ఫించన్ రావాలని కలెక్టర్‌ను కోరగా వెంటనే ఆరోగ్య వైద్యధికారిని పిలిచి మూడు రోజుల్లోగా ఆ అబ్బాయికి పింఛన్ అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పుల్లయ్య, ఆర్డీవో మిర్యాల దాసు, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు, ఎఓ పీరునాయక్, సిడిపిఓ కోటేశ్వరమ్మ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, డాక్టర్లు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు తదితర అధికారులు స్పందనలో పాల్గొన్నారు.

## తప్పుడు పాసు పుస్తకాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి



పీఠాధిపతి అశోక్ కుమార్

**వీరబ్రహ్మం ఆయుర్వేద పీఠంఆస్తులను కాపాడాలి**

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** మా పూర్వీకులం నుండి మా వరకు సంక్రమించిన వీరబ్రహ్మం ఆయుర్వేద పీఠంఆస్తులను కాపాడాలని తప్పుడు పాసు పుస్తకాలను సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని వీరబ్రహ్మం మఠం ప్రస్తుత 5వ పీఠాధిపతి అశోక్ కుమార్ ఉన్నతాధికారులను కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మా పూర్వీకుల నుండి సంక్ర మించిన భూములు రుద్రవరం మండలంలోని నరసాపురం సర్వే నెంబర్ 316 ఖాతా నెం బర్ 599 లో 4 ఎకరాల 57 సెంట్లు భూమికి మఠం అశోక్ కుమార్ పేరుతో పట్టాదారుని పాసు పుస్తకం, రికార్డు ఉందన్నారు. అయితే మాకు పూర్వీకుల ద్వారా సంక్రమించిన భూ ములను కాజేయాలన్నా దురుద్దేశంతో కడప జిల్లా శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్ర హ్మేంద్రస్వామి కంది మల్లయ్య పల్లె కాలజ్ఞాన మేనేజ్మెంట్ వారు నకిలీ పాసు పుస్తకాలు సృష్టించారన్నారు. అనుభవంలో ఉన్నట్లు హక్కు రికార్డులను సృష్టించారన్నారు. దీంతో నేను న్యాయస్థానాన్ని ఆశ్రయించానన్నారు. సమాచార హక్కు చట్టం కింద వాస్తవాలను తెలియజేయాలని రుద్రవరం మండల తహసిల్దార్ ను విన్నవించానన్నారు. సదరు తహసిల్దార్ రెవెన్యూ రికార్డులలో సర్వే నెంబర్ 316 రికార్డులకు సంబంధించిమఠం అశోక్‌కుమార్,మఠం ప్రవీణ్‌కుమార్‌ల పేర్లమీదఉన్నాయని రాతపూర్వకంగా ఇచ్చారన్నారు. ఇప్పటికైనా తప్పుడు పాసు పుస్తకాలు సృష్టించిన కాలజ్ఞాన మఠం మేనేజ్మెంట్ వారిపై చర్యలు తీసుకోవాలని పూర్వీకుల నుండి మాకు సంక్రమించిన ఆస్తులను కాపాడాలని ఉన్నతాధికారులను కోరుతున్నానని పీఠాధిపతి అశోక్ కుమార్ కోరారు.

## మిట్ట కందల గ్రామంలో పొలంబడి కార్యక్రమం



**పాములపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని మిట్ట కందాల గ్రామంలో డాక్టర్ వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిట్ట కందాలగ్రామంలోపొలాల మధ్య జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆత్మకూరు ఏ డి ఏ ఆంజ నేయ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగులో ఖర్చులు తగ్గించు కునే విధానాలను రైతులకు క్షేత్రస్థాయిలో తెలియజేశారు. ప్రస్తుతం ఆశిస్తున్న పురుగులు తెగుళ్లపై రైతులకు అవగాహన నివారణ పద్ధతులను వివరించారు. రాయితీలో ఆయిల్ ఇం జన్లు ఎలక్ట్రికల్ మోటర్లు వ్యవసాయ పనిముట్లను అందించాలని రైతులు కోరారు కార్యక్రమంలో ఏవో పనిశ్వర్ రెడ్డి , మండల అడ్వైజరి అధ్యక్షులు రఘురాంరెడ్డి, ఏ ఈ ఓ మద్దిలేటి, పొలంబడి రైతులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పాడిపశువులకు హెల్త్‌కార్డులు జారీ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** పాడిపశువులకు కూడా ఆరోగ్య సంరక్షణ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు సంయుక్త సంచాలకులు నంద్యాల జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ లావణ్య లక్ష్మి తెలిపారు. శుక్రవారంనాడు బనగానపల్లె మండల పరిధిలోని బనగానపల్లె , నందవరం, యాగంటిపల్లె, నందివర్గం పశువైద్యశాలలను ఆమె తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆవులు, గేదెలు జీవాల వివరాలను పొందుపరుస్తామని అదే విధంగా పాడిరైతులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డు రూపంలో బ్యాంకుల ద్వార రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా దూడలకు బ్రూ సెల్లోసి జీవాలకు టి.పిఆర్ టీకాల కార్యక్రమంను త్వరగా పూర్తి చేయాలని పశువైద్యాధికారులను సూచించారు.సహాయ సంచాలకులు డాక్టర్ కె.వి బ్రహ్మం, పశువైద్యులు డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఇఓ

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మిడ్తూరు మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని శుక్రవారం డిఇఓ సుధాకర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ, మోమోలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో జరుగుతున్న పరీక్షలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కస్తూరిబాలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించి అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిగ్గిలాగర్ యాప్‌ను పిల్లలతో డౌన్‌లోడ్ చేయించారు. ప్రక్కనే ఉన్న మోడల్‌స్కూల్‌లో త్రాగునీటి పరికరాలను పరిశీలించారు. పిల్లల్లో సామర్థ్యాన్ని పెంపొందించాలని టీచర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం నాడు నేడు పనులపై ఎంఇఓ శ్రీనాథ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ -1రామిరెడ్డి, కస్తూరిబా ప్రిన్సిపల్ ఉమా గైర్వాని, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాధికారి ఆకస్మీక తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ

**గడివేముల, మేజర్‌న్యూస్ః**

జిల్లా విద్యాధికారి కె.సుధాకర్ రెడ్డి మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కస్తూరిబా పాఠశాలలో శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో స్టడీ అవర్స్‌ను పరిశీలించారు. పాఠశాలల పరిస్థితులపై విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పలు సబ్జెక్టులపై విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలలకు హాజరు కావాలని సూచించారు. గడివేముల జడ్‌పీహెచ్‌ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు విక్టర్ ఇమ్మానుయేల్‌పై అటెండెన్స్ రిజిష్టార్ నందు ఆన్ డ్యూటీని మార్కు చేయడంపై డీఈఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే డిజి లాకర్ యాప్‌పై ఉపాధ్యాయులకు వివరించారు.

## బాల్యమిత్రుడిని సన్మానించిన తోటి మిత్రబృందం



మిత్రుడు వెంకట్‌రెడ్డిని సత్కరించిన తోటి మిత్రబృందం

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి, అమెరికాలో స్థిరపడిన తమ తోటి మిత్రుడు వెంకట్‌రెడ్డిని 1989 సంవత్సరంకు చెందిన మిత్ర బృందం శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పట్టణసమీపంలోని అమెజాన్ రిసార్ట్ నందు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మిత్రబృందం వెంకట్‌రెడ్డిని పూలమాల, శాలువాలతో సన్మానించి, మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో 1989 బ్యాచ్ మిత్ర బృందం హెల్పింగ్‌హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరిసింహనాయుడు, పామయ్యయాదవ్, జయన్నఆచారి, డాక్టర్ పోతులూరిఆచారి, మల్లికార్జునరెడ్డి, ఖలీల్, పరమేష్, హరినాథ్, బిపి.రామానాయుడు, చిన్నరజాక్, పెద్దరజాక్, రామకృష్ణ, పాలనాయుడు, మధు, నర్సప్ప, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## సహకార వారోత్సవాలపై కలెక్టర్ చేత గోడ పోస్టర్ ఆవిష్కరణ

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మిడ్తూరు మండలంలోని ప్రజా సమస్యల ప్రజా వేదికపై సహకార వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణను నంద్యాల కలెక్టర్ మనజీర్ జిలాని చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సహకార సొసైటి చైర్మెన్ నాగ తులసిరెడ్డి, నాగలూటి సర్పంచ్ ఉషారాణి కలెక్టర్ సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 70వ అఖిల భారత సహకార వారోత్సవాలను 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు అన్ని సహకార సంస్థల్లో నిర్వహిస్తున్నామని డివిజనల్ శాఖ అభివృద్ధి అధికారి వెంకట సుబ్బయ్య తెలిపారు. ఈ వారోత్సవాలు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, వివిధ రంగాల్లో సహకార సంఘ అభివృద్ధికి సంఘాలకు తెలియ పరచే విధంగా సహకార వారోత్సవాలుగా నిర్వహిస్తున్నామన్నారు. దీనిని అందరూ సద్వినియోగం చేసుకునే విధంగా సహకార సంఘానికి కృషి చేయాలని




సహకార వారోత్సవాల వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరిస్తున్న దృశ్యం

అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆపరేటివ్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నరసింహారెడ్డి, మిడ్తూరు సిఇఓ కాంతు, పాల్గొన్నారు.

## పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఓ కె.వెంకట్‌రెడ్డి

**డోన్ ఆర్‌డిఓ కె.వెంకటరెడ్డి**

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** బిఎల్‌ఓలు వారి పనితీరును మార్చుకోకపోతే కఠినచర్యలు తప్పవని డోన్ ఆర్‌డిఓ కె.వెంకట్‌రెడ్డి బిఎల్‌ఓలను హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ నందు బిఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు నమోదు, డిలీట్ వంటి విషయంలో బిఎల్‌ఓల తీరు బాలేదని, పనితీరులో మార్పు రాకపోతే చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో తహశిల్దార్ విద్యాసాగర్, ప్యాపిలి తహశిల్దార్ చంద్రశేఖర్‌వర్మ, డిప్యూటి తహశిల్దార్‌లు, సూపర్‌వైజర్లు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్:** అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మండల కన్వీనర్ భీమ్‌రెడ్డి, ఇంచార్జీ విశ్వనాథ్‌రెడ్డిలు పేర్కొన్నారు.ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి,రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని సచివాలయం-2లో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమం సర్పంచు భీమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయంలో వారు జగనన్న మా నమ్మకం నువ్వే బోర్డును ఆవిష్కరించారు. జగనన్న చేసిన సంక్షేమ పథకాల గురించి వారికి తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి రాఘవేంద్ర, ఎంపిటీసీ వెంకటేష్, ఉప సర్పంచు పరమేష్‌స్వామి, నాయకులు మల్లికార్జున,కృష్ణ,బొంబాయి శివ,బంగారుబాబు,రవిస్వామి,రామకృష్ణ, రామాంజనేయులు, వీరారెడ్డి, అబ్రహం,సల్మాన్, వాలంటీర్లు పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న వైసీపీ నాయకులు

## బాబు హయాంలోనే అభివృద్ధి సాధ్య పడింది

**- రౌడూరులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం**

**కౌతాళం, మేజర్‌న్యూస్ :** మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్య పడిందని టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి వెంకటపతిరాజు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఆదేశాల మేరకు మండలంలోని రౌడూరు గ్రామంలో బాబుష్యూరిటీ -భవిష్యత్‌కుగ్యారెంటీకార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటింటికి నాయకులు తిరుగుతూ టీడీపీ మేనిఫెస్టోలని సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రౌడూరు గ్రామ సీనియర్ నాయకులు బుడుదొడ్డి జట్టెప్ప, మాల ఈరన్న, బాషా, బూత్ ఇన్‌చార్జిలు ఈరన్న, అనిల్, రంగ పాల్గొన్నారు.



## విద్యాశాఖ అధికారులకు హెచ్‌ఆర్‌పీ నోటీసులు జారీ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జిల్లా విద్యాశాఖ అధికారులకు మానవ హక్కుల సంఘం నోటీసులు జారీ చేసింది. కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కె.వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ 2020లో రిటైర్డ్ అయిన ఫిజికల్ సైన్స్‌టీచర్ కోడూరు శంకర్‌రెడ్డికి 37 నెలలు జీతాల అరియర్స్ దాదాపు రూ.35లక్షలు, పెన్షన్ బెనిఫిట్స్, 37 నెలల పెన్షన్‌మంజూరు చేయకుండా వేధిస్తుండటతో ఆయన గత నెల 22న హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఈ నెల 16న మండల, జిల్లా, రాష్ట్ర విద్యాశాఖ అధికారులు మానవ హక్కుల సంఘం ఎదుట హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది.

## కొడుకు కనపడడం లేదని పోలీస్‌స్టేషన్‌లో తల్లి ఫిర్యాదు

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని సూగూరు గ్రామానికి చెందిన గర్జీ సురేష్ గత 25 రోజుల క్రితం నుండి కనపడడం లేదని ఉలిగమ్మ మంత్రాలయం ఎస్.ఐ వేణుగోపాల్‌రాజ్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఎమ్మార్పిఎస్ నాయకులు జానయ్య, హనుమన్న, అనీల్, తదితరులు పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలు వెంట ఉన్నారు. కొడుకు కనపడకపోవడంతో కుటుంబ సభ్యులు చాలా దిగ్భ్రాంతికి గురవుతున్నారన్నారు. త్వరలోనే పోలీసులు సురేష్ ఆచూకి కనిపెట్టి తల్లికి అప్పగిస్తామని తెలిపినట్లు తెలిపారు. ఇందులో సూగూరు గ్రామ పెద్దలు గర్జీదేవదాసు, గోపినాథ్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 11 | నవంబరు 2023

## నేడు సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో సాహితీ సదస్సు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** శనివారం "జాతీయ విద్యా దినోత్సవం" సందర్భంగా సాహితీ స్రవంతి విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. సమావేశంలో విద్య, సాహిత్య సంబంధిత విషయాలపై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. రామకృష్ణ డిగ్రీ కళాశాల మినీ ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సదస్సుకు సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు, కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డా.మధుసూదన్,డా.రవికృష్ణ,రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డా.రామకృష్ణారెడ్డి తదితరులు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. సాహితీ ప్రియులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

## రావూస్ కళాశాలలో ఘనంగా అకౌంటింగ్ దినోత్సవం




**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవాన్ని కళాశాల సీఈవో తిరుమలరెడ్డి అధ్యక్షతన కళాశాలవాణిజ్య శాస్త్ర విభాగపు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఇర్ఫాన్, విజయ్ కుమార్ మాట్లాడుతూ లూకా పాసియోలి అకౌంటింగ్ విధానంలో జంట పద్దు విధానాన్ని ప్రవేశపెట్టి అకౌంటింగ్ సబ్జెక్టు రూపకల్పనకు విశేషంగా కృషి చేశారని, నేడు మారుతున్న ప్రపంచీకరణ వల్ల వివిధ వ్యాపారాలు ఇ కామర్స్ విధానంలో, డిజిటల్ చెల్లింపు ద్వారా జరుగుతున్నాయి, ఈ ఆధునిక టెక్నాలజీలో అకౌంటింగ్ ప్రాధాన్యత చాలా ఉందని, జి.ఎస్.టి రాకతో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశలు చాలా ఉన్నాయని తెలియజేసారు. కావున విద్యార్థిని విద్యార్థులు అకౌంటెన్సీ సబ్జెక్టుల పట్ల శ్రద్ధ చూపుతూ వివిధ పరిశోధనల వైపు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపల్ ప్రకాష్, నోడల్ ఆఫీసర్ రాఘవేంద్ర, కళాశాల వాణిజ్య విభాగాదిపతి విజయ్ కుమార్, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు వీరేష, మనోహర్, విజయరాజు, మిగిలిన అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## అమ్మకతాడులో వై.ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం



**క్రిష్ణగిరి,మేజర్న్యూస్ :** మండల పరిధిలోని అమ్మకతాడు గ్రామంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని క్రిష్ణగిరి ఎంపిపి డాక్టర్ కంగాటి వెంకట రామిరెడ్డి ,జడ్పిటీసీ సభ్యురాలు కె.యి సుభాషిణి ,మండల కన్వీనర్ ఆర్.బి వెంకట రాముడులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ,అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసే ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్రెడ్డి 2024 ఎన్నికల్లోను గెలవాల్సిన అవసరమున్నదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సర్వేశ్వరీ,ఆర్.క్రిష్ణారెడ్డి,పుట్లూరు కాంతారెడ్డి,బాలు, గోపాల్రెడ్డి,ఇంకా పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు ఆ గ్రామస్తులు పాల్గొన్నారు.అంతకు ముం దుగా ఉదయం క్రిష్ణగిరి మజారా గ్రామమైన రామక్రిష్ణాపురంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఎంపిపి డాక్టర్ కంగాటి వెంకట రామిరెడ్డి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్.రంగ నాయకులు, సుభాష్, రాజు,ఏ.జయరామిరెడ్డి,జింకల చినన్న, రామళ్ళకోట హుస్సేన్సాహెబ్, చెన్నయ్య ఇంకా పలువురు పాల్గొన్నారు.

## భక్తకనకదాసు జయంతిని అధికారికంగా నిర్వహించాలి


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్న్యూస్ :** శ్రీశ్రీశ్రీ భక్త కనకదాసు జయంతిని అధికారికంగా నిర్వహిచాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కురువ యువజనసంఘం అధ్యక్షుడు బత్తిని కిరణ్కుమార్ కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్, బీసీ వెల్ఫే ర్ అధికారిణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడా రు. కర్నూలు జిల్లాలో అధికంగా కురువలు ఉన్నారని, వారిని ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కురువ యువజన సంఘం నాయకులు రంగస్వామి, మురళీమోహన్, యువజన సంఘం వెల్దుర్తి మండల అధ్యక్షుడు గిరి పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు వైయస్ కుటుంబంతోనే సాధ్యం

**వైసిపి మండల అధ్యక్షుడు రామలింగేశ్వర్ రెడ్డి**



**పాములపాడు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే కేవలం వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి సాధ్యమని పాములపాడు వైసిపి మండల అధ్యక్షుడు రామలింగేశ్వర్ రెడ్డి అన్నారు శుక్రవారంనాడు భానుముకుల గ్రామంలో జగనే ఎందుకు కావాలంటే అనే విషయం పై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంతవరకు ఎప్పుడు ఏ నాయకుడు ఇవ్వలేదని గుర్తు చేశారు గ్రామంలో వైసీపీ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో తుమ్మలూరు సర్పంచ్ వంప్రసాద్, మిట్ట కందాల సర్పంచ్ చింతల నారాయణ, చెల్లిమిల్ల సర్పంచ్ కోట్ల చంద్రారెడ్డి, జెఎస్సీ మండల చైర్మన్ టీఎన్ఆర్ నాగరాజు, మద్దూరు సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, మాజీ చైర్మన్ రమణారెడ్డి, మాజీ సర్పంచ్ బాలునాయక్, సొసైటి డైరెక్టర్ గోపాల్, వైయస్సార్సీపీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, జబ్బారు, మధుసూదన్ రావు, రాముడు ప్రభాకర్ పుల్లయ్య, ఎల్ల గౌడు, తదితరులు పాల్గొన్నారు.

## దొరల పాలనకు చరమగీతం చెప్పండి - డోన్ టిడిపి ఇంఛార్జీ


సమావేశంలో మాట్లాడుతున్న డోన్ టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి ధర్మవరం సుబ్బారెడ్డి

**బేతంచెర్ల ,మేజర్ న్యూస్ :** బేతంచెర్లలో దొరల పాలనకు ప్రజలు చరమగీతం చెప్పాలని డోన్ టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం బేతంచెర్ల నగర పంచాయతీ 5వ వార్డులో పట్టణ ప్రధానకార్యదర్శి షేక్షావలి చౌదరి ,మాజీ ఎంపిటిసి సభ్యులు జకీరుల్లా బేగ్అధ్యక్షతన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూరాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికి భవిష్యత్ కు గ్యారెంటీ పథకాలు అందచేస్తామని అన్నారు. బేతంచెర్ల అభివృద్ధి ఆర్థికమంత్రి దొర ఆదాయ అభివృద్ధి తప్ప ప్రజలకోసంకాదని, కాంట్రాక్టర్లు అందరూ వారి బంధువులని అన్నారు. అధికారన్నీ అడ్డం పెట్టుకొని శేషారెడ్డి ఉన్నత పాఠశాలను అక్రమించుకున్నారని భవిష్యత్లో పాఠశాల కనుమరుగు అవుతుందని ప్రజలు గమనించాలని కోరారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎలాంటి అవినీతికి చేయనప్పటికి అక్రమ అరెస్ట్ చేయడం దారుణమని ప్రజలు గమనించాలని కోరారు. తల్లికి వందనం, దీపం పథకం,ఆడబిడ్డ నిది క్రింద 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1500 లు, ఉచిత బస్సు ప్రయాణం,నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తూ యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు రూ. 3000 లు నిరుద్యోగ భృతి కింద అందచేస్తామని అన్నారు. నిబంధనలు వివక్షలేకుం డామహాశక్తి,అన్నదాత,ఇంటింటికి నీరు,బి సి లకు రక్షణ అందచేస్తామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉన్నాం ఎల్లా నాగయ్య,పోలూరు రాఘవరెడ్డి,ఉన్నాం చంద్రశేఖర్,తిరుమలేష్ చౌదరి, మాదినేని నారాయణ స్వామి, క్లస్టర్ ఇంచార్జ్ బుగ్గనపల్లి రమేష్,రాష్ట్ర క్రిస్టియన్ కమిటీ కార్యదర్శి మేకల నాగరాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, లోకేష్గౌడ్, కౌన్సిలర్స్ రామాంజనేయులు, రామ్ గోపాల్, రామ్మూర్తి, నంద్యాల మధు, పట్టణ మైనారిటీ నాయకులు ఫయాజ్ ,సుల్తాన్,తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి ,విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వృత్తి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పుస్తకాలను ప్రధానోపాధ్యాయుడు కోటయ్య శుక్రవారం పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల లో 9,10 తరగతులలో ఐటి,ఎలక్ట్రానిక్స్ లలోవృత్తి విద్యను అభ్యసిస్తున్న 80 మంది విద్యార్థులకు పుస్తకాలను అందజేసామ న్నారు.రాష్ట్ర ప్రభుత్వం,సమగ్ర శిక్ష సంయుక్తంగా ఈ పుస్తకాలను మంజూరు చేసిందన్నారు.కార్యక్రమంలో శిక్షకులు బాలయ్య,మధురిమ, ఉపాధ్యాయులు ఐడికే శాస్త్రి,రవీంధ్రారెడ్డి, మహ బూబ్బాష,వెంకట రాముడు, జయన్న,ప్రవీణా కుమారి,పిడి దాదాపీర్,పిఈటి భారతి,ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.


పంపిణీ చేసిన పుస్తకాలతో విద్యార్థులు

## సంక్షేమ పథకాల పంపిణీ జగనన్నతోనే సాధ్యం- ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**పత్తికొండ టౌన్, మేజర్న్యూస్:** రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు పంపిణీ చేయడం జగనన్నతోనే సాధ్యమని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సచివాలయం-2లో ఆంధ్ర ప్రదేశ్కు జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం మండల కన్వీనర్ కారంనాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకొన్న సీఎం జగన్ కులమత రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన లబ్దిదారులను గుర్తించి వారికి అందాల్సిన సంక్షేమ పథకాలను నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారన్నారు. అనంతరం తేరు బజారులో ఎమ్మెల్యే జెండావిష్కరణ చేశారు. అనంతరం ఇంటింటికెళ్ళి జగనన్న పథకాల గురించి ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, సర్పంచు కొమ్ము దీపిక, ఎంపిపి నారాయణదాసు, మాజీ సర్పంచు సోమశేఖర్, ఎంపిటీసీ నీలకంఠ, సచివాలయ కన్వీనర్ రంగన్న, శ్రీకాంత్రెడ్డి, పల్లెప్రతాప్రెడ్డి, లలిత, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్న్యూస్:**
నగరంలోని సిరాక్ ఆంగ్ల ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల అధినేత జీఎండి.ఇబ్రహీం ఈ వేడుకలను ప్రారంభింరరాఉ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలు నెహ్రూ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలన్నారు. చిన్నారులు ఏకాగ్రతతో చదవాలన్నారు. చిన్నారులు వేసిన వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్మరంలో హెచ్ఎం వజీరాఖతూన్, ఉపాధ్యాయులు కొండెపోగు చిన్నసుంకన్న, సంగీతం మాస్టర్ రమేష్, ఉపాధ్యాయులు ఓబేదుల్లా, రియాజ్, శ్రీనివాసులు, శకునిబీ, కాజోల్, నాజిమా, తబసుం, శ్రావణి, సుల్తానా, సలాం, మేరీ, స్వప్న, మెర్సి, అల్మాస్ పాల్గొన్నారు.


ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

## ఘనంగా అటవీ శాఖ అమరవీరుల సంస్మరణ దినం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** అటవీ శాఖ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని శుక్రవారం నంద్యాల జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో ఘనంగానిర్వహించారు.నంద్యాల జిల్లా అటవీశాఖాధికారి వినీత్ కుమార్ ఆధ్వర్యంలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖాధికారి మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ ఉద్యోగుల సంస్మరణ కోసం ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అటవీ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# గడపగడపకు సంక్షేమం జగన్ మోహన్ రెడ్డికే సాధ్యం


సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** గడపగడపకు సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నవంగలి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగుల ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు సర్పంచు మౌళిభాష,ఎంపిటీసి లక్ష్మిరెడ్డి , ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు ,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ రామగురివిరెడ్డి ,వైసీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైసీపీ సీనియర్ నాయకులు పత్తి నారాయణ వైసిపి నాయకులు సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి,ఎంపీటీసి ,శేషురమేష్, లక్ష్మి కాంతరెడ్డి,వెంకట సుబ్బారెడ్డి,తబ్బిబ్బు పవన్(బాబు), రామక్రిష్ణారెడ్డి, రవిశంకర్ రెడ్డి,వెంకటరెడ్డి,వెంకట్రామిరెడ్డి,వెంకటేశ్వరరెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, పామిలేటి,బయన్న,ఎంపీడీవో మహబూబ్‌దౌలా,డిటి విజయకుమార్ ఏ,ఓ రంగనేతాజి,ఏఈలు,జగ్గయ్య,కొండారెడ్డి,షాజహాన్, షఫివుల్లా, ఏపీవో నిర్మల,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు , సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, పాల్గొన్నారు.

# వైకాపా పాలనలో రాష్ట్రం అంధకారం.. ధర్మారం మన్నె పెద్దనాగిరెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** గడిచిన నాలుగున్నర సంవత్సర కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంధకారంలోకి వెళ్ళిపోతయిందని, అభివృద్ధి, పరిశ్రమలు రాకపోవడం, యువతీయువకులకు ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోవడంతో ఏపి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని టిడిపి నాయకులు ధర్మారం మన్నె పెద్దనాగిరెడ్డి అన్నారు. శుక్రవారం బాబు షూరిటీ....భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని పట్టణంలోని 2వ వార్డు నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ వైకాపా పాలనలోని వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు భూశెట్టి చిన్నసుంకయ్య, నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నడిగడ్డ నాగేంద్ర, గడ్డం అంకిరెడ్డి, గండికోట పెద్దరామాంజినేయులు, ఖాజాపీరా, బ్యాంక్ శ్రీను,


కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

మౌలాలీరెడ్డి, జలదుర్గం విష్ణు, బసిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పుల్లయ్య, సీబిల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని పలుకూరు గ్రామంలో ముస్లీం మైనార్టీ బాలిక బాల్య వివాహాన్ని ఐసిడిఎస్ అధికారులు , మండలస్థాయి అధికారులు, పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. డిసిపివో శారద , సిడిపివో ఉమామహేశ్వరి, బనగానపల్లె రెవెన్యూ అధికారి, డిసిపియు స్వేత, నరసింహ, చైల్డ్ హెల్ప్‌లైన్ జిల్ల కోఆర్డినేటర్ సుంకన్న , బిబిఎ యాక్సిస్ టూ జస్టిస్ ఫర్ చిల్డ్రన్ జిల్లా కోఆర్డినేటర్ వెంకట తిమ్మారెడ్డి , పోలీసు సిబ్బంది శుక్రవారంనాడు పలుకూరు గ్రామానికి వెళ్లి బాల్య వివాహాన్ని అడ్డుకోవడం జరిగింది. బాలిక తల్లికి పెళ్లికుమారునికి చెందిన తల్లి దండ్రులకు వారు కౌన్సిలింగ్ ఇచ్చారు. తనకు ఇష్టం లేకుండా వివాహం జరిపిస్తున్నారని ఎలాగైనా పెళ్లిని ఆపి తనకు చదువుకోవడానికి అవకాశం కల్పించాలని బాలిక తన తోటి స్నేహితులతో చెప్పడంతో సోషల్‌మీడియా ద్వార సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని ఆదేశాల మేరకు గ్రామానికి వెళ్లి పెళ్లిని నిలిపివేశారు. అలాగే బాలిక చదువుకోవడానికి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని మైనార్టీ సంక్షేమ సంఘానికి చెందిన పాఠశాలలో వసతిని కల్పించారు. అనంతరం ఐసిడిఎస్ అధికారులు మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలను వివరించి మైనార్టీ తీరే వరకు బాలికలకు వివాహాన్ని చేయవద్దంటూ తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె.బాబురావు అన్నారు. శుక్రవారం నగరంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.బాబురావు మాట్లాడుతూ జిల్లాలో మహిళా సంఘాలను అభివృద్ధి చేయాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో మహిళా కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ సమావేశాలకు మహిళలు అధికంగా వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు ప్రమీల, దామోదరం రాధాక్రిష్ణ, బతుకన్న, రియాజ్, లాజరస్, అబ్దుల్, పుష్పలీల, కెవి.లక్ష్మి, రాజేశ్వరి, హైమావతి, లలితమ్మ, అయ్యమ్మ, లక్ష్మిదేవి, ఎల్లమ్మ, మద్దమ్మ, ఆశాలత పాల్గొన్నారు.



# అర్చకులపై దాడులు ఆపాలి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్:** అర్చకులపై జరుగుతున్న దాడులను ఆపాలని జంగమ సంక్షేమ సంఘం, బ్రాహ్మణ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని జంగమ సంక్షేమ సంఘం కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. కర్నూలులోని కోట వీరభద్రస్వామి దేవాలయం అర్చకులు చంద్రమౌళిపై దాడి చేయడం దారుణమన్నారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ సమావేశంలో జంగమ సంక్షేమ సంఘం నాయకులు లాల్‌బహదూర్‌శాస్త్రి, విశ్వేశ్వరయ్య, గంగాధర్‌శాస్త్రి, కోటేశ్వరరావు, చంద్రశేఖరయ్య, బసవరాజు, బ్రహ్మణ సంఘం నాయకులు మనోహర్, చంద్రశేఖర్‌శర్మ పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుల సమీక్షా సమావేశం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె మండల క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జీల సమీక్షా సమావేశాన్ని శుక్రవారంనాడు స్థానిక టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. బాబు షూరిటి భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బనగానపల్లె మండల క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జిలకు టెలిగ్రామ్ బూత్ గురించి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

# పెథాలజీ ల్యాబ్ సేవలు ప్రారంభం


ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో న్యూ డయాగ్నస్టిక్‌లో మైక్రో బయాలజీ, పెథాలజీ ల్యాబ్ సేవలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి వీటిని ప్రారంభించారు. ఆసుపత్రిలో నూతన ల్యాబ్ ద్వారా రోగులకు రక్తపరీక్షలు చాలా సులభతరంగా అందులోకి తీసుకవచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఎం ప్రిన్సిపాల్ సుధాకర్, డాక్టర్లు వెంకటేశ్వరరావు, హేమనళిని, రేణుకాదేవి, వెంకటరమణ, శివబాలనగాంజన్ పాల్గొన్నారు.

# కరీంబాగ్‌లో త్రాగునీటి ఇక్కట్లు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని కీరంబాగ్ నందు గత మూడు రోజులుగా ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బందులకు గురవుతున్నారు. మూడు రోజుల నుండి త్రాగునీరు రాలేదని అధికారులకు తెలిపినా వారు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. అయితే వారు ఇదే విషయాన్ని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసీ రాజారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి ట్యాంకర్ల ద్వార నీటిని సరఫరా చేసి ప్రజల దాహాన్ని తీరుస్తున్నారని ఆయనకు కరీంబాగ్ కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. అయితే ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే నీటి సమస్యలను తీర్చాలని వారు కోరుతున్నారు.


ట్యాంకర్ల ద్వార నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

# టపాసులతో జాగ్రత్త..!

- అప్రమత్తంగా ఉంటే ఆనంద దీపావళి
- చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి
- ఎమ్మిగనూరులో 11 దుకాణాలు ఏర్పాటు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటా వెలుగులు విరజిమ్మే దీపావళి పండుగ వచ్చింది. ప్రతి ఇల్లు చీకటిని తరమేసి దీపాల కాంతులతో కొత్త అందాలు సంతరించుకుంటుంది.వయసుతో ప్రమేయం లేకుండా టపాసులతో కాల్చేందుకు యువకులు, పెద్దలు ఉత్సాహం కనబరుస్తుంటారు.చిచ్చుబుడ్లు,తారాజువ్వలు, భూచక్రాల తదితర వంటి టపాసులు కాల్చడంలో ఆజాగ్రత్తగా వహిస్తే నిండు జీవితాల్లో శాశ్వతంగా చీకటినిండుకునే అవకాశం ఉంది. దీపాదళి పండుగ వచ్చిందంటే ఎమ్మిగనూరు పట్టణంలో రెండు రోజులు ముందే వీవర్స్ మైదానంలో బాణాసంచా వ్యాపారులు తాత్కాలిక దుకాణాలను ఏర్పాటు చేయడంతో ఇవి పట్టణ ప్రజలను ఎంతగానో ఆదరిస్తున్నాయి. దీంతో టపాసులు ఉన్న డిమాండ్ అంతా కాదు..

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు :** బాణాసంచా పేల్చినప్పుడు ప్రజలు కాటన్ దుస్తులు ధరించాలని, చిన్నపిల్లలు టపాసులు కాల్చేటప్పుడు పెద్దల సమక్షంలో కాల్చాలని, తల్లితండ్రులు పిల్లలకు అగ్గిపెట్టెలు, అవ్వాయి సువ్వాయిలు ఇవ్వకుండా జాగ్రత్త చూసుకోవాలన్నారు. ఇళ్ల వద్ద బహిరంగ ప్రదేశాల్లోనే టపాసులు కాల్చాలన్నారు. పైకి పోయే (రాకెట్) బాణాలు కాల్చనప్పుడు ప్రజలు చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది.



టపాసులు కాల్చే సమయంలో ప్రజలు పాదరక్షణ, కళ్ల జోడు వేసుకోవాలి. ఇళ్ల వద్ద వాహనాలు ఉన్నచోట్ల టపాసులు కాల్చరాదు. ప్రజలు ఇళ్లలో కుటుంబ సభ్యులకు సరిపడా మందు సామాగ్రి నిల్వ ఉంచుకోవాలి. ప్రమాదం జరిగితే పరిగెత్తకుండా నేల పై దొర్లడం వంటి చేయకుండా దుప్పటి కప్పి మంటలను ఆర్పివేస్తే శరీరం కాలదని అగ్నిమపక అధికారులు సూచిస్తున్నారు. పట్టణంలో ఎటువంటి దురదుష్టకర ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకుని దీపావళి వేడుకుల జరుపుకోవాలని ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు తెలిపారు.

**వ్యాపారులు జాగ్రత్తలు పాటించాలి :** ఎమ్మిగనూరులో వీవర్స్ కాలనీ మైదానంలో తాత్కాలిక బాణాసంచా వ్యాపారాలు 15-12 కొలుతల షాపు నిర్మించుకోవాలని, రేకుల షెడ్లలో దుకాణం ఏర్పాటు ఉండాలన్నారు. ప్రతి దుకాణంకు 3 మీటర్ల ఖాళీగాస్థలం ఉండాలని, దుకాణం వద్ద నో స్మోకింగ్ బోర్డును ఏర్పాటు చేయాలి. ప్రతి దుకాణం వద్ద రెండు డ్రమ్ముల నీళ్లను పెట్టుకోవాలని, ఇసుకలో నిండిన బకెట్లు తప్పకుండా పెట్టుకోవాల్సిందేనని, దీంతో మంటలు జరిగేటప్పుడు మంటలను ఆర్పివేయవచ్చన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లకు టపాసులు అమ్మకూడదన్నారు. స్టాల్స్ ముందు అధికారులు జారీ చేసిన సర్టిఫికెట్లతో పాటు విధి విధానాలను సూచిస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలి.

**పేలుతున్న టపాసుల ధరలు :** దీపావళి టపాసుల ధరలు కొనుగోలు చేయకముందే పేలిపోయేలా ఉన్నాయి. గత ఏడాది ధరలతో 30 నుంచి 40 శాతం మేర పెరిగినట్లు సమాచారం. గత ఏడాది 5 దుకాణాలు ఏర్పాటయితే ఈ ఏడాది 11 దుకాణాలకు అనుమతులు వచ్చాయి. ధరలతో కొనుగోలదారుల జేబులకు మరింత చిల్లులు పడనున్నాయి.

**కళ్లకు రక్షణ పరికరాలు ధరించాలి :** దీపావళి పండుగ రోజు టపాసులు కాల్చేటప్పుడు కళ్లకు రక్షణగా కళ్ళజోడు ధరించడం చాలా మంచిదని, నిప్పురవ్వలు కళ్ళలో పడకుండా ఉంటాయని కంటి వైద్య నిపుణులు డాక్టర్ హేమంత్ కుమార్ తెలిపారు.ఏదైనా ప్రమాదం జరిగితే ఒకటికి రెండుసార్లు మంచినీటితో కళ్లను శుభ్రం చేసుకుని వెంటనే వైద్యులను సంప్రదించాలి.గుండె జబ్బులు, ఆస్తమా అలర్జీవ్యాధిగ్రస్తులు, చిన్నపిల్లలు,వృద్ధులు టపాసులు కాల్చేసమయంలో దూరంగా ఉండటం చాలా ఉత్తమం.

**ఏదైనా ప్రమాదం జరిగితే సమాచారం ఇవ్వాలి - అగ్నిమాపక అధికారి అంజనేయులు :** ఏ విధమైన అగ్ని ప్రమాదం జరిగిన అందుబాటులో ఉన్న అగ్నిమాపక కేంద్రానికి వెంటనే సమాచారం ఇవ్వాలని ఎమ్మిగనూరు అగ్ని మాపక అధికారి ఆంజనేయులు తెలిపారు. 101, 112 నెంబర్లకు కూడా ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చు. ఎల్లవేళల సిబ్బంది అందుబాటులో ఉంటారు. తాత్కాలిక బాణాసంచా దుకాణ యాజమాన్యాలు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.


ఫైర్ అధికారి ఆంజనేయులు

# వరిపంట పొలాలను వ్యవసాయాధికారులు పరిశీలన

## – దాదాపు 800 ఎకరాలలో వరిపంట పడిపోయినట్లు నిర్ధారణ


రైతులకు సూచనలు చేస్తున్న వ్యవసాయ అధికారులు

**బండ్మికూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తోడు ఈదురు గాలుల వల్ల పడిపోయిన వరిపంట పొలాలను నంద్యాల వ్యవసాయ శిక్షణ సహాయ సంచాలకురాలు రమణమ్మ, వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి స్వాతిలు పరిశీలించారు. మండలంలోని పార్నపల్లె, ఈర్నపాడు, రామాపురం, బండి ఆత్మకూరు, సంత జూటూరు గ్రామాలలో క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించారు. దాదాపు 800 ఎకరాలలో వరిపంట పడిపోయినట్లు జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించినట్లు వారు తెలిపారు. అలాగే అక్కడ వున్న రైతులతో పడిపోయిన వరి పొలాలలో వున్న నీటిని చిన్న చిన్న కాలువల ద్వారా తొలగించాలని సూచనలు చేశారు. పడిపోయిన వరిని కట్టలుగా కట్టుకోవాలని మొలకెత్తకుండా ఉండడానికి 5శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలని రైతులకు సూచించారు. పడిపోయిన పంట పొలాలను చూసి రైతులు తమను ఆదుకోవాలని వ్యవసాయాధికారులను కోరారు. వీరితోపాటు గ్రామ వ్యవసాయాధికారులు ఆయేషా, అశోక్, సామ్రాట్, సింధు, మంజుల, రైతులు ఉన్నారు.

# ఘనంగా ధన్వంతరి జయంతి


ధన్వంతరి జయంతి కార్యక్రమంలో ఎంపీపీ, వైద్యులు

**బండ్మికూరు రూరల్, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ఆయుర్వేద ఆసుపత్రులనందు శుక్రవారం ధన్వంతరి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం మండల ఎంపీపీ బేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, కన్వీనర్ శ్రీనివాస రెడ్డి, ధన్వంతరి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మొదటి ఆయుర్వేద వైద్యుడు ధర్వంతరి అని వ్యాధుల నివారణకు ఆయన ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయుర్వేద వైద్య రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రంజిత కుమారి, ఆయుర్వేద వైద్యుడు నాగరాజు, జేసీఎఫ్ కన్వీనర్ ముడిమెల పుల్లారెడ్డి, దేశు రామిరెడ్డి, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ నరమేధం ఆపాలి



సీపీఎం సీపీఐ నిరసన తెలుపుతున్న దృశ్యం

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్** :స్థానిక నంద్యాల పట్టణంలో గాంధీచౌక్‌లో సీపీఎం, సీపీఐ పార్టీలుగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సీపీఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు అధ్యక్షత వహించారు. సీపీఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్‌కుమార్ మాట్లాడుతూ పాలస్తీనాపై అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధాన్ని ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఐక్యరాజ్యసమితి నిర్ణయాలకు అనుగుణంగా పాలస్తీనా భూ భాగాల నుంచి ఇజ్రాయిల్ పూర్తిగా పక్కకు తప్పుకోవాలని, భారత ప్రభుత్వం తటస్థ వైఖరిని విడనాడి పాలస్తీనా ప్రజలకు మద్దతు ప్రకటించి సహాయ సహకారాలు అందించాలని నినదించారు. అమెరికా మద్దతుతోనే పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ అత్యంత భయంకరమైన దాడులు పాల్పపడుతుందని విమర్శించారు. తక్షణమే పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని వారు నినాదాలు ఇచ్చారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ పట్టణ నాయకులు సోమన్న, దొమ్మరి శ్రీనివాసులు, తోట మద్దులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిగేట్లలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే మరోసారి సీఎంగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలని వైసీపీ మండల కన్వీనర్ జిట్టా నగేష్‌యాదవ్, సచివాలయ మండల కన్వీనర్ హనుమంతులు అన్నారు. మండల పరిధిలోని గిరిగేట్ల గ్రామ సచివాలయంలో శుక్రవారం సచివాలయ కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. అనంతరం వైసీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జగన్నాథరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, బసిరెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకటరాముడు, ఎంబాయి రామాంజనేయులు, చెరువు రంగస్వామి, మీటి హనుమంతు పాల్గొన్నారు.

# గోవుల సంరక్షణ బాధ్యతపై చర్యలు


గోవులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలో గత కొన్ని నెలలుగా రోడ్లపై అడ్డంగా ఉంటున్న గోవులతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు, ప్రమాదాల బారిన పడడం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో గోవులను వాటి యజమానులు తీసుకుని వెళ్లాలని మున్సిపల్ కమిషనర్, పోలీస్ అధికారుల సమక్షంలో పలుమార్లు గోవుల యజమానులతో సమావేశం నిర్వహించి పరిస్థితిని తెలియజేసి హెచ్చరికలు చేయడం జరిగింది. అయితే ఆయా గోవుల యజమానులు కొందరు గోవులను తీసుకుని వెళ్లి వారి సంరక్షణలో ఉంచుకోవడం జరిగింది. అయినా కూడా దాదాపుగా 100కు పైగా గోవులను, గోవుల యజమానులు తీసుకుని వెళ్లకపోవడంతో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో తాత్కాలిక గోశాల ఏర్పాటు చేసి వాటి బాధ్యతను దాతల సహకారంతో చేపట్టడం జరిగింది. వీటిని గోషాలకు తరలిస్తున్నామని ప్రభుత్వ నిబంధనల మేరకు వాటిని సంరక్షిస్తామని కమిషనర్ వెల్లడించారు. ఈనేపథ్యంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి గోవులను సంరక్షించే బాధ్యతను, వాటిపై ఆసక్తి ఉన్న వారికి అప్పుచెప్పాలన్న మంచి సంకల్పంతో బండి ఆత్మకూరు మండలంలోని నెమళ్ళకుంట, నారపురెడ్డికుంట, నాయుని చెరువు గ్రామాలలో ఉన్న వారికి గోవుల సంరక్షణ బాధ్యతను అప్పగించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో గోవులు రోడ్లపై ఉంటూ ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులను కలిగిస్తూ ప్రమాదాలకు కారణం అవుతూ అవి కూడా ప్రమాదాలకు గురవుతున్నాయని తెలిపారు. అలాగే గోవులు వాటి ఆహారం కోసం ప్లాస్టిక్ మరియు ప్రాణాంతకమైన ఆహార పదార్థాలు తిని మృతి చెందడం, రోగాల బారిన పడడం ఎంతో బాధగా ఉంటుందన్నారు. అయితే ఈ గోవులను సంరక్షించాలని సంకల్పంతో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో గోవుల సంరక్షనను చేపట్టి వాటిని ఆసక్తిగల వారికి అప్పుచెప్పిప సంరక్షన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగిందన్నారు. నెమల్లకుంట, నారపురెడ్డికుంట, నాయునిచెరువు గ్రామాలలోని వారికి గోవులను లక్కిడిప్ ద్వారా ఎంపిక చేసి వారికి అప్ప చెప్పడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఎక్కడైనా గోవుల యజమానుల సంరక్షణలో లేని వాటిని తమకు అప్పజెప్పాలని వాటిని ఆసక్తి గల వారికి అప్పచెప్పి వాటిని సంరక్షిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమం లో ఎమ్మెల్సీ ఇషాక్‌బాషా, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ సభ్యులు, మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, దేశం సుధాకర్‌రెడ్డి, నంద్యాల మూడో పట్టణ అధ్యక్షులు జాకీర్ హుశేన్, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యను వినడానికి సమయం లేనప్పుడు కార్యక్రమం ఎందుకు


జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పెద్ద చెరువు సాధన కమిటీ నాయకులు

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** సమస్యలు వినినప్పుడు జగనన్నకు చేబుదాం కార్యక్రమం ఎందుకని పెద్ద చెరువు సాధన కమిటీ కన్వీనర్ తాహేర్ వల, నాయకులు రామదాసులు అధికారులను ప్రశ్నించారు. శుక్రవారం పట్టణంలోని ఆర్ట్స్ కళాశాలలో జగనన్న చేబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాయింట్ కలెక్టర్, అధికారులు స్పందించిన తీరు బాధకరమని, కనీసం సమస్యను వినడానికి సమయం ఇవ్వలేనప్పుడు కార్యక్రమం ఎందుకు నిర్వహించారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సమస్యలను చేబుతున్నప్పుడు పోలీసుల ద్వారా బయటకు నెట్టేందుకు ఇలాంటి కార్యక్రమం చేపట్టాల్సిన అవసరం లేదని, చిత్తశుద్ధి ఉంటే అధికారులు సమస్యలను పరిష్కరించాలన్నారు. గతంలో కూడ సీఎం జగన్ ఆదోని పర్యటనలో కూడ వినతిపత్రం ఇవ్వడానికి కూడ నాయకులను పోలీసులు నిర్బందించడం శోచనీయమన్నారు. అనంతరం మండల పరిధిలోని పాండవగల్లు గ్రామంలో ఉన్న చెరువును స్వాధీనం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్న, వెంకటేష్, తాయన్న, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

## – ఘనంగా అటవీ అమరవీరుల దినోత్సవ వేడుకలు


వృద్దులకు పండ్లు పంపిణీ చేస్తున్న అటవీ శాఖ అధికారులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** అడవిని , అడవి సంపదను , అడవి జంతువులను కాపాడడంలో అంకిత భావంతో విధులు నిర్వహించి ప్రాణాలు అర్పించిన అటవీ అమర వీరుల త్యాగాలు మరువలేనివని రేంజర్ అసోసియేషన్ , ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. శుక్రవారం అటవీ శాఖ అమర వీరుల వారోత్సవాలను పురస్కరించుకొని డిఎఫ్ఓ ఆధ్వర్యంలో బైర్లూటిలో అమర వీరులకు నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో బాలింతలకు, రోగులకు, ఎస్సార్‌బిసిలోని మానవతానిలయం వృద్ధాశ్రమంలో వృద్దులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీ శాఖ అమర వీరుల సేవలను స్మరించుకుంటూ విధుల్లో అంకితభావంతో పనిచేస్తు అడవిని, అడవి సంపదను, వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యతి ఉందన్నారు. అధికారులు అమర వీరులను త్యాగాలను స్మరించుకుంటూ వారిని ఆదర్శంగా తీసుకొని ఉత్తమ సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రానికి

# డాక్టర్ ఎంవి ఆర్ పేరు అభినందనీయం

**నంద్యాలనూనెపల్లె, మేజర్‌న్యూస్:** రాయల సీమ అభివృద్ధి కోసం పోరాడిన యోధుడి స్మరించుకొనేలాగా ప్రభుత్వం రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రానికి డాక్టర్ ఎంవిఆర్ పేరు పెట్టడం అభినందనీయమని రాయల సీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి అన్నారు. అయితే అదే వీరుడి పోరాట స్ఫూర్తితో సాధించుకున్న అలగనూరు రిజర్వాయర్ కట్ట మరమ్మతు లకు కొన్ని లక్షల రూపాయలు నిధులు కేటా యించకపోవడంతో ఆ ప్రాజెక్టులో చుక్క నీరు లేక పశువుల ఆవాసంగా మారింది. గత ఐదు సంవత్స రాలుగా కేవలం పేరు పెట్టడంతో కాకుండా యోధుల ఆశయాలను నెరవేర్చడం ద్వారా వారిని గౌరవించాలని పాలకులకు రాయలసీమ సాగునీటి సాధన సమితి విన్నవిస్తుందన్నారు.

### సిబిఎస్‌ను రద్దు చేసి

# కన్నడ, ఉర్దూ సబ్జెక్టలను కొనసాగించాలని నిరసన


హొళగుంద ఉన్నత పాఠశాలలో నిరసన చేస్తున్న దృశ్యం

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిబిఎస్‌ను రద్దు చేసి కన్నడ,ఉర్దూ సబ్జెక్ట్‌లను కొనసాగించాలని విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, కన్నడ ఉపాధ్యాయులు, రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంధ సంస్థ నాయకులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు.సిబిఎస్ పేరుతో లాంగ్వేజ్ సబ్జెక్ట్‌లను రద్దు చేయడంతో విద్యార్థుల విద్యాభ్యాసం కోసం ఇబ్బందులు ఎదురైయ్యాయని వారంత కలిసి పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం అయ్యారు. కన్నడ, ఉర్దూ బాషల లాంగ్వేజ్ సబ్జెక్ట్‌లను కోనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళానని ఆయినా ఫలితం లేదని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నజీర్‌ఆహ్మద్ చెప్పారు.మండల కేంద్రం కర్ణాటక రాష్ట్రం సరిహద్దులో ఉందని ఇక్కడ పాఠశాల ఏర్పాటు చేసినప్పుడు కన్నడ హైస్కూల్‌గా నామకరణం చేశారని ఇప్పుడు కన్నడ బాషను రద్దు చేస్తే విద్యార్థుల భవిష్యత్తు ఏమిటని ప్రశ్నించారు. కన్నడ, ఉర్దూ, ఇతర లాగ్వేంజ్‌ను కోనసాగించకపోతే విద్యార్థులతో తరగతులు బహిష్కరిస్తామని, ఆలాగే విద్యార్థుల సమక్షంలో ఆందోళన కార్యాక్రమాలు చేస్తామని ప్రభుత్వానికి, ఉ్నతాధికారులకు హెచ్చరించారు. వెంటనే సిబిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# నూతన కాలనీల అభివృద్ధికి ప్రాధాన్యం

## మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే కాటసాని



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలో ఏర్పడిన కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు నగర మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం 19వ వార్డు మథర్ ల్యాండ్ నందు రూ.65 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి మేయర్, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర శివార్లలో అనతి కాలంలోనే అనేక కాలనీలు ఏర్పడ్డాయని, అందుకు తగ్గట్టుగా అక్కడ మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నగరంపై చూపిన చిన్నచూపు కారణంగా ఇప్పటికి ఎన్నో సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.గోపాల్ రెడ్డి, కార్పొరేటర్ లక్ష్మిరెడ్డి, ఎం.ఈ. శేషసాయి, డిఈఈ రవిప్రకాష్ నాయుడు, ఏఈ జనార్ధన్, ఇంస్పెక్టర్లు రఫిక్, ఆర్.రాజు, నాయకులు అనిల్ కుమార్, బాబుల్ రెడ్డి, లక్ష్మీపతి, తిరుపాలు, చిన్న, రసూల్, శ్రీనివాస యాదవ్, రాజేష్, సంతోష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు, జొన్న పంటలు పరిశీలన



పంటలను పరిశీలిస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండలంలోని హుసేనాపురం, గుట్టపాడు, ఓర్వకల్లు గ్రామాల్లో శుక్రవారం నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు లక్ష్మిప్రసన్న, శివరామక్రిష్ణ, మోహన్, విష్ణువర్ధన్‌లు పరిశీలించారు. జొన్న, మొక్కజొన్నలో కత్తెర పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు వ్యవసాయాధికారులు తెలిపే పంట సస్యరక్షణ చర్యలు తప్పకుండా పాటించాలన్నారు. అప్పుడే అధిక దిగుబడులు సాధ్యమవుతాయన్నారు. రైతులు తప్పకుండా ఈక్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. వారి వెంట వ్యవసాయాధికారి సుధాకర్, సుదీప్తి, భాస్కర్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలి

### – వలసల నివారణకు చర్యలు చేపట్టి రుణాల వడ్డీ మాఫీ చేయాలి

### – బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు ఈరన్న ఆధ్వర్యంలో బీజేపీ మీడియా ఇన్‌చార్జి సాయిప్రదీప్‌లతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల వల్ల మూడింత రెండు వంతుల మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయని, రైతులు పండిస్తున్న పంటల విత్తనాల ఖర్చుకు రావని, అయితే రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కనీస ప్రణాళిక సిద్ధం చేయలేదని, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి జూలై రూ.500కోట్ల విడుదల చేస్తే ప్రభుత్వం మాత్రం పంటలు కాపాడటానికి, తాగునీటి వసతి కల్పనకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం బాధకరమన్నారు. రైతు సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధుల ఖర్చుపై రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వర్షాభావం నెలకొన్న అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి వలసల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కరువు ప్రాంతాల్లో ప్రత్యామ్నయ పంటల కోసం ప్రణాళికలు సిద్ధం చేసి ఎరువులు, విత్తనాలు ఉచితంగా అందించాలని కోరారు. బ్యాంకుల ద్వారా పంట రుణాలను పొందిన రైతులు చెల్లించాల్సిన రుణాలు వాయిదా వేయించి వడ్డీ మాఫీ చేయాలని, తిరిగి పంట రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. చిన్న, సన్నకారు రైతులకు కరువు పింఛన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కోటియాదవ్, సూర్యప్రకాష్‌లు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యం

### 36వ వార్డు పెద్దపాడులో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

### మాజీ ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రము అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ పాణ్యం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరి చరిత రెడ్డి అన్నారు. కల్లూరు అర్బన్ 36 వ వార్డ్ పెద్దపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్ర బాబు ఆదేశాల మేరకు బాబు షురిటీ–భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి గ్రామంలో ఇంటిటికి తిరిగి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి గౌరు చరిత రెడ్డి ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి పెద్దపాడు తిరుమలేశ్వర్ రెడ్డి, పెద్ద బీచుపల్లి,చిన్న బీచుపల్లి,మండల అధ్యక్షుడు డి రామాంజనేయులు, మాజీ ఎంపీపీ వాకటి మాధవి, మాదేష్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్, సల్కాపుర%శీ% దేవేందర్ రెడ్డి,మైనారిటీ నాయకులు దొడ్డిపాడు మహబూబ్ బాషా అర్బన్ నాయకులు ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత పాలనే వైసీపీ లక్ష్యం



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల ఖాతాల్లో చేరవేస్తూ అవినీతి రహిత పాలనే లక్ష్యంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీపీ రంగనాథ్‌గౌడ్, ఎంపీపీ తిప్పన్న, తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ రామ య్య, పంచాయతీరాజ్ ఏఈ సుబ్బారెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఎస్ఐ రాజారెడ్డి, ఓంకార్‌యాదవ్, వైసీపీ నాయకులు లోటరీబాష, నాగేశ్వరరెడ్డి, బీరం శివరాం పుల్లారెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

# రవీంద్ర విద్యార్థికి మూడు బంగారు పతకాలు



**కల్లూరు, మేజర్‌న్యూస్:** రవీంద్ర విద్యానికేతన్ పాఠశాలలో చదువుతున్న వై.దేవ్‌శృత్‌సాయికి ఎస్జీఎఫ్ ఏపీ స్టేట్ ఇంటర్ చాంపియన్‌షిప్ 2023–2024 ఈత పోటీల్లో బూడు బంగారు పతకాలు సాధించారు. 200, 800లతోపాటు మరో విధంగా ఈ పథకాలు సాధించారు. ఈ మేరకు శుక్రవారం పాఠవాల చైర్మన్ జీవీఎం.మోహన్‌కుమార్ విద్యార్థి దేశ్‌శృత్‌సాయిని అభినందించారు. తమ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. తమ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ఆటలను ప్రోత్సహిస్తాయన్నారు.

### బైపాస్ రోడ్డులో

# ఎల్ఈడీ వెలుగులు..!

- రూ.89లక్షలతో బటర్ ఫ్లై లైట్లు
- అలంకరణ మొక్కలకు డ్రిప్ ద్వారా నీటి సౌకర్యం
- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి



అన్నమయ్య సర్కిల్‌లో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ః** మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్లు, అంతర్గత రహదారుల్లో ఎల్ఈడీ బల్బుల వెలుగులతో పట్టణంలో సరికొత్త శోభను తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, మున్సిపల్ అధికారులు పూనుకున్నారు. ఫోర్‌లైన్ బైపాస్ రోడ్డును నిర్మించి చాలా ఏళ్లు గడుస్తున్నా సెంట్రల్ లైటింగ్‌కు ఆదోని–కర్నూలు రహదారి నోచుకోలేదు. 2009లో ఎమ్మెల్యేగా చెన్నకేశవరెడ్డి, 2014లో ఎమ్మెల్యే అయిన బీవీ.జయనాగేశ్వరరెడ్డిలు కర్నూలు రహదారిలో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసేందుకు ఆర్అండ్‌బీ అధికారుల చేత ప్రతిపాదనలు తయారు చేయించి టెండర్ల ప్రక్రియ వరకు తీసుకువచ్చినా ఆ తరువాత ఆచరణలోకి తేలేకపోయారు. దీంతో రాత్రిళ్లు ఈ రహదారిలో ప్రయాణం చీకటిలోనే సాగుతోంది. ఆర్అండ్‌బీ అధికారులను నమ్ముకంటే ఆచరణ సాధ్యం కాదని భావించిన ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మున్సిపల్ నిధులతో సెంట్రల్ లైటింగ్‌ను వేయించాలని నిర్ణయించారు. అందులో భాగంగానే ప్రస్తుతం అన్నమయ్య సర్కిల్ నుండి శివ సర్కిల్ వరకు, అలాగే ఓంశాంతి సర్కిల్ నుండి అన్నయ్య సర్కిల్, శ్రీనివాస సర్కిల్ నుండి మార్కెట్ యార్డ్ చౌరస్తా వరకు రూ.89లక్షలతో బటర్ ఫ్లై ఆకారంలోని ఎల్ఈడీ లైట్లను రహదారుల మధ్యలో ఏర్పాటు చేయనున్నారు. ఎల్ఈడీ వెలుగులకు అవసరమైన నిధులను మున్సిపాలిటీ కేటాయించడం, ఇందుకు కౌన్సిల్ కూడా అంగీకరించడంతో టెండర్ల ప్రక్రియ ఇటీవల ముగిసింది. దీంతో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌కు శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఇప్పటికే డివైడర్ల మధ్యలో వేసిన అలంకరణ మొక్కలతో ఆకట్టుకుంటున్న కర్నూలు బైపాస్ రోడ్డుకు సెంట్రల్ లైటింగ్ తోడైతే శోభాయమానంగా తయారు కానుంది. అలాగే శ్రీనివాస్ సర్కిల్ నుండి మార్కెట్ యార్డ్ చౌరస్తా వరకు ఉన్న పట్టణంలోని రహదారి కూడా ఎల్ఈడీ లైట్ల కాంతులతో వెలిగిపోనుంది. ఇక శివ సర్కిల్ నుండి కర్నూలు చౌరస్తా వరకు కూడా సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి ఉంటే ఇంకా బాగుండేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఆ దిశగా కూడా ఆలోచన చేసి కర్నూలు చౌరస్తా వరకు విద్యుత్‌దీపాలంకరణ చేయాలని ప్రజలు కోరుతున్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ రఘు, వైస్ చైర్మెన్ నజీర్ అహ్మద్, కమీషనర్ గంగిరెడ్డి, డీఈఈ మనోహర్‌రెడ్డి, ఏఈ శరత్‌కుమార్, వైసీపీ నాయకులు భీమిరెడ్డి, సునీల్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, ధర్మకారి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



బటర్ ఫ్లై ఆకారంలోని ఎల్ఈడీ లైట్లు

**డివైడర్లలోని మొక్కలకు డ్రిప్ సిస్టం ద్వారా నీరుః–**

బైపాస్ రోడ్డులోని డివైడర్ల మధ్యలో వేసిన అలంకరణ మొక్కలు నీటి వసతి సరిగ్గా లేక వాడు మోహం పడుతున్నాయి. మంత్రాలయం బైపాస్ రోడ్డులో నీటి సౌకర్యం లేనందున మొక్కలు నాటకపోవడంతో పిచ్చిమొక్కలు, గడ్డి ఏపుగా పెరుగుతోంది. దీనిని అధిగమించేందుకు గాను మున్సిపల్ అధికారులు చక్కటి ఆలోచనకు శ్రీకారం చుట్టారు. డివైడర్ల మధ్యలోని మొక్కలకు డ్రిప్ సిస్టమ్ ద్వారా నీటిని అందించేందుకు గాను శుక్రవారం అన్నమయ్య సర్కిల్‌లో బోరు వేయించారు. నీటి సౌకర్యం అందుబాటులోకి వస్తే గొడుగు ఆకారంలో ఏపుగా పెరిగే మొక్కలతో పాటు పూల మొక్కలు, ఇతర అలంకరణ మొక్కలు నాటాలని అధికారులు నిర్ణయించారు. మొక్కలకు డ్రిప్‌సిస్టమ్ ద్వారా నీరు అందనుండటంతో బైపాస్ రోడ్డులో ఇక నుంచి పచ్చదనం వెల్లువిరవనుంది.

# ప్రజల ఆదాయం పెరగాలంటే టీడీపీ గెలవాలి

**– కర్నూలు టీడీపీ ఇన్‌ఛార్జ్ టీజీ భరత్**



ప్రజలతో మాట్లాడుతున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల ఆదాయం పెరుగుతుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని 50 వవార్డులోని కొత్తపేటలో ఆయన బాబు ష్యూరిటీ–భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. వార్డులోని ఇళ్లకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టీడీపీ మేనిఫెస్టో వివరించి తమ ప్రభుత్వం వస్తే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదే శం పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. కర్నూలు లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే స్థానికంగా పరిశ్రమలు తీసుకవచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని వివరించారు. ప్రజలకు మంచి చేసే నాయకుడినే ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రంగారెడ్డి, బొల్లెద్దుల రామక్రిష్ణ, చెన్న, రఫిక్, బన్నీ, నారాయణ, రాముడు, శ్రీనివాసులు, భరత్, మనీష్, గణేష్, పాల్‌రాజ్, దశరథ్, నరసింహులు, రఘుచారి పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో అడిషనల్ కమిషనర్ పూజలు



పూజలు నిర్వహించేందుకు వచ్చిన అడిషనల్ కమిషన్‌తో అధికారులు

**మహానంది, మేజర్‌న్యూస్‌:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ సి.డి.ఐ.సి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అడిషనల్ కమిషనర్ సమీర్ కుమార్ పూజలు నిర్వహించారు. క్షేత్రానికి వచ్చిన వీరికి ఆలయ మర్యాదలతో పర్యవేక్షులు వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కామేశ్వర స్వామివార్లకు అభిషేకార్చణ పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేయగా అధికారులు శేష వస్త్రంతో అలంకరించారు. వీరివెంట ఆలయ ఇన్స్‌పెక్టర్ బత్తుల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ భూముల పరిశీలన



భూములను పరిశీలిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ఆదోని డివిజన్ లోని వివిధ అభివృద్ధి పనులకు ల్యాండ్ ఆలియనేషన్ కోసం భూములను జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పరిశీలించారు. శుక్రవారం ఆదోని మండలం పెద్దతుంబళం గ్రామంలో పర్యాటక శాఖ అభివృద్ధి పనులకు భూములను కేటాయింపుకు పెద్దకడుబూరు మండలం గవిగట్టు గ్రామ సమీపంలో రైల్వే అండర్ బ్రిడ్జి కోసం రైల్వేశాఖకు ల్యాండ్ అలియానేషన్ కోసం జాయింట్ కలెక్టర్ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ అబిషేక్ కుమార్, ఆదోని, పెద్దకడుబూరు తహాశీల్దార్లు వెంకటలక్ష్మీ, వీరేంద్ర గౌడ్, మండల సర్వేయర్లు రమణ, తేజస్విని పాల్గొన్నారు.

# అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలు తొలగింపు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాలను తిరస్కరించి అక్రమంగా నగరంలోని ఎస్టీబీసీ కళాశాలలో ఏర్పాటు చేసిన బాణసంచ దుకాణాలను కర్నూలు ఆర్డీవో, పోలీసులు శుక్రవారం తొలగించారు. దీపావళి పండుగ సందర్భంగా ఎస్టీబీసీ కళాశాలలో కలెక్టర్, ఆర్డీవో సూచనల మేరకు డీఎస్పీ విజయశేఖర్ 100బాణ సంచ దుకాణాలకు అనుమతులు ఇచ్చారు. అనుమతులు కాదని స్థానిక రాజకీయ నాయకుల ప్రోత్సహంతో నిర్వహకుడి ఆధ్వర్యంలో పది దుకాణాలు ఏర్పాటు చేశారు. ముందుగానే వారి వద్ద నుంచి డబ్బులు సేకరించిన నిర్వహకుడు క్రిష్ణారెడ్డి స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిడికి లొగ్గి పది షాపులకు అనుమతి ఇచ్చాడని తెలుసుకున్న కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్ ఎస్టీబీసీ కళాశాలలో ఏర్పాటు చేసిన అదనపు షాపులను స్థానిక రెండవ పట్టణ సీఐ శ్రీనివాసులు సహకారంతో షాపులను తొలగించారు. ముందుగా డబ్బులు కట్టిన వారు తాము గత కొన్నేళ్లుగా షాపులు పెట్టుకుంటున్నామని, అయితే నిర్వహకుడు తమకు కాదని వేరే వాళ్లకు అనుమతులు ఇవ్వడంతో తమకు అన్యాయం జరిగిందని వాపో యారు. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతి ఇచ్చిన షాపులను మాత్రమే పెట్టుకోవాలని, అనుమతి లేని వాటిని తప్పక తొలగించాలని ఆర్డీవో తెలిపారు. అనంతరం బాణసంచ షాపులను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఖాన్, ఖాజావలి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్డీవో మాట్లాడుతున్న దుకాణాల యజమానులు

# సర్వసభ్య సమావేశమా.. రాజకీయ సమావేశమా..

**– గాడి తప్పిన మండల సమావేశం..**
**– పతులు, సతులు హాజరు.. – చోద్యం చూస్తున్న అధికారులు**
**– సమస్యలపై అధికారులను జెడ్పీటీసీ నిలదీత**

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** మండలంలో జరుగు తున్న ప్రజా సమస్యలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో ప్రతి మూడు మాసాలకొక్కసారి జరిగే సర్వసభ్య సమావేశం రోజు రోజుకు దిగజారిపోయి మండల సమావేశం గాడి తప్పింది. మండల ఎంపిడిఓ ఆధ్వర్యంలో ఎంపిపి అధ్యక్షతన ఏర్పాటు చేసే సర్వసభ్య సమావే శానికి కేవలం అధికారులు, ప్రజలచేత ఎన్ను కోబడిన ప్రజాప్రతినిధులు మాత్రమే హాజరు కావాలనే ప్రభుత్వ నిబంధన ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వలన సర్వసభ్య సమావేశం రాజకీయ సమావేశంలా మారింది. అందు లోభాగంగా, శుక్రవారం ఆస్పరి ఎంపిడిఓ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపిపి సుం కర ఉమాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశాని కి పతులు, సతులు హాజరై, తల్లి బదులు కొడు కులు హాజరై ఏకంగా సర్వసభ్య సమావేశం లో మాట్లాడారు.నివారించాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లు చోద్యం చూశారు. పలు శాఖ అధికారులు వారి వారి శాఖపరంగా నివే దికలను వివరిస్తుండగా, సమావేశానికి సతులకు బదులుగా పతులు అధికారులను ప్రశ్నించారు. అలాగే ఓ వైసీపీ మాజీ మండల కన్వీనర్, మండల కన్వీనర్ హాజరై అధికారు లకు పలు ప్రశ్నలు వేశారు. దీంతో కొంతమంది హాజరైన ప్రజాప్రతినిధులు సర్వసభ్య సమావేశమా.. రాజకీయ సమావేశమా... లేక అధికార పార్టీ సమావేశమా... ఆస్పరిలో జరిగే సర్వసభ్య సమావేశానికి పూర్తిగా నిధులు లేకుండాపోయాయని అధికారులు, ప్రజాప్రతినిధులు గుసగుసలాడారు. ప్రజా సమస్యలను గాలికొదిలి ఆయా శాఖల అధికారులు వారి వారి నివేదికలు ఇచ్చారే తప్ప సమ స్యలను పరిష్కరిస్తామని సమావేశంలో చర్చే లేదు. ప్రజా సమస్యలను పరిష్కరించలేని సమావేశం ఓ సమావేశమేనా అని కొందరు ఎంపిటీసీలు ఆవేదన చెందిందన్నారు. మండ లంలో నాడు – నేడు పనులు సక్రమంగా జరు గుతున్నాయా లేదా, పాఠశాలలో అసంపూర్తిగా జరుగుతున్నాయని సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని జెడ్పీటీసీ దొరబాబు ఎంఈఓ రాజేంద్ర ప్రసాద్‌ను ప్రశ్నించారు. సమావేశానికి వచ్చేది మీరు నాడు – నేడు పనులు చేసేది వేరేవారు. వారిపై మీరు ఏం చర్యలు తీసుకున్నారని మండి పడ్డారు. నాగనాథనహల్లి వాటర్ స్కీం ద్వారా మండలా నికి సక్రమంగానీరు సరఫరా కావాల్సి ఉం డగా, మీరు ఏం చేస్తున్నారని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈను ప్రశ్నించారు. సక్రమంగా విధులు నిర్వహిస్తే నీటి సరఫరా సక్రమంగా జరుగుతుందని, మీరి నిర్లక్ష్య దోరణి విడనా డాలని ముమ్ముందు ఇలా జరిగితే జిల్లా పరిష త్‌లో ఫిర్యాదు చేస్తానన్నారు. అధికారులు వారి విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. అనంతరం జెడ్పీటీసీ మాట్లాడుతూ, మం డలంలో జాతీయ గ్రామీణ ఉపాధి పనులు ప్రారంభించివలసలను నివారించాలని ఉపాధి ఏపిఎంకు ఆదేశించారు.అలాగే ముత్తుకూరు సర్పంచు తోజేజప్ప గ్రామంలో విద్యుత్ సక్రమంగా రావడం లేదని ఫిర్యాదు చేశారు. అనంతరం ఎంపిటీసీ నరసప్ప మాట్లాడుతూ, మండలంలో ప్రజాసమస్యలను పరిష్కరించా లని, అలాగే తంగరడోన గ్రామానికి మూడు కి.మీ., రోడ్డు ఏర్పాటు చేయాలని, ఉపాధి పథకం ద్వారా పనులు చేపట్టాలని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఎంపిడిఓ రాణేమ్మ, ఈఓఆర్‌ఓడి నరసింహారెడ్డి, డాక్టర్ బాలకృష్ణ, ఉపాధి ఏపిఎం, విద్యుత్ ఎఈ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ, పంచాయతీరాజ్ ఏఈలు పాల్గొన్నారు.



అధికారులను ప్రశ్నిస్తున్న జెడ్పీటీసీ

# ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జనసేన జెండా రెపరెపలాడిద్దాం..

**అందరము బాధ్యతగా పనిచేసి జనసేనను ముందుకు తీసుకెళ్దాం..**
**కాలం మన వైపు చూస్తోందన్న ఇరిగెల**
**ఇరిగెల బ్రదర్స్ ను పార్టీలోకి మనస్ఫూర్తిగా ఆహ్వానించిన జనసైనికులు**
**బైక్ ర్యాలీ నిర్వహించిన జనసైనికులు**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** అందరమూ బాధ్యతగా పనిచేసే జనసేనను ముందుకు నడిపిద్దామని ఆళ్లగడ్డలో జనసేన జెండా రెపరెపలాడిద్దామని ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి అన్నారు. శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో తాలుకా స్థాయి నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన ఇన్చార్జి చింతల సురేష్ బాబుతో పాటు వివిధ తాలూకాల జనసేన ఇన్చార్జులు పాల్గొన్నారు. ముందుగా ఉమ్మడి జిల్లా జనసేన ఇంచార్జ్ చింతల సురేష్ బాబు మాట్లాడుతూ ఆళ్లగడ్డ తాలూకాలో ఇరిగెల బ్రదర్స్ చేరికతో జనసేన బలం రెట్టింపు అయిందన్నారు. గడపగడపకు జనసేన ఆశయాలను సిద్ధాంతాలను తీసుకెళ్లలన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి రాజకీయంగా ఎదిగేందుకు జనసేన కృషి చేస్తోందన్నారు. తటస్తులు మన పార్టీలో చేరే విధంగా శ్రమించాలన్నారు. ఆళ్లగడ్డ లాంటి నియోజకవర్గంలో





జనసేనలోకి ఇరిగెల బ్రదర్స్ రావడం శుభ పరిణామం అన్నారు. తాలూకా జనసేన నాయకులు రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ అందరము కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గంలో జనసేనను అభివృద్ధి చేసుకుందామని ప్రతి గ్రామంలో జనసేన జెండాను ఎగురవేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈరోజు నుండి కార్యాలయంలో తాను అందుబాటులో ఉంటానని జనసైనికులు తనను ఎప్పుడైనా కలవవచ్చు అన్నారు. తాలూకాలో 35 సంవత్సరాలుగా రెండు వర్గాల పాలన నడిచిందన్నారు. గంగుల భూమా కుటుంబాల రాజకీయం పలచన అయిపోయిందని కాలం మన వైపు చూస్తోందని ఇరిగెల అన్నారు. తాలూకాలో ముఖ్యంగా తెలుగు గంగ కేసీ కెనాల్ కింద పంట కాలువలు లేకపోవడంతో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందడం లేదని ఇరిగెల అన్నారు. ప్రస్తుతం కాలువల్లో నీరు లేక పంటలు ఎండిపోతున్నాయన్నారు. రైతుల బాధ్యత తీసుకుని వారే కరువయ్యారన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు చేసింది మేమే అంటూ వైకాపా బస్సు యాత్ర చేసిందని రైతుల్లో కూడా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు ఉన్నారని వారు సాగుచేసిన పంటలు నీరు లేక ఎండిపోతున్నాయని వారిని ఆదుకునే వారు ఎవరన్నారు. సంక్షేమం పేరుతో వైకాపా ప్రభుత్వం దోపిడి చేస్తోందని ఆయన ఆరోపించారు. ఆళ్లగడ్డ మార్కెట్ యార్డుకు ఎస్సీని చైర్మన్ చేసినప్పటికీ ఆయనకు పూర్తి పగ్గాలు ఇవ్వకుండా వైస్ చైర్మన్ అన్ని తానై నడిపించాడని ఇరిగేల విమర్శించారు. తాలూకాలో జరుగుతున్న అక్రమాలను అన్యాయాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన ఆయన పట్టించుకోలేదన్నారు. ఆళ్లగడ్డ వైసిపి నాయకులు మాతోపాటు వైకాపాలో చేరిన మా కార్యకర్తలను కూడా అవమానించారని ఆయన ఆరోపించారు. మా రాజకీయ అనుభవంలో ఎంతో మంది ముఖ్యమంత్రులను చూసామని నాయకులను చూసామని పవన్ కళ్యాణ్ లాంటి నిజాయితీ నిబద్ధత ఉన్న నాయకుని ఎప్పుడు చూడలేదన్నారు. వైకాపా దుర్మార్గపు పాలన అంతమొందించాలని మన అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకొని అందరూ కలిస్తేనే వైకాపాలనకు చరమగీతం పాడతామని నిర్ణయించుకొని తెదేపాతో పొత్తుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. రెండు పార్టీల నేతలు తీసుకున్న ఉమ్మడి నిర్ణయాలను మనం శిరసా వహించాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కృత నిశ్చయంతో జనసేన కట్టుబడి ఉందన్నారు. రాబోయే కాలంలో ఆళ్లగడ్డలో జనసేన జెండా ఎగరవేసేందుకు అందరము కలిసికట్టుగా ముందుకు సాగుదామని ఇరిగెల రాంపుల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగెల బ్రదర్స్, జనసేన తాలూకా ఇంచార్జ్ మైలేరి మల్లయ్య, జున్ను ప్రసాద్ రెడ్డి, పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు,